GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 14 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిపై ఉన్న సీలింగ్ తొలగించేందుకు ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం కానుంది.

2లో

- తొలుత పరిషత్‌లకు, ఆపై పంచాయతీలకు కేటాయింపు
- ఆగస్టులో ఎన్నికలుంటాయనే అంచనా
- రిజర్వేషన్లు తేలితే రంగంలోకి దూకేందుకు సిద్ధమవుతున్న నాయకులు





## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకులు..

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి చట్ట సభల్లో ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తికి ఇలాంటి గుర్తింపు రావడం ఒక్క బీజేపీ పార్టీలో మాత్రమే సాధ్యమని అన్నారు. బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు వస్తాయి అనడానికి బండి సంజయ్ కుమార్, రామచందర్ రావు లాంటి వారే నిదర్శనమని అన్నారు. రానున్న రోజుల్లో జాతీయభావం కలిగిన న్యాయవాదులందరిని ఏకం చేసి రాజ్యాంగాన్ని అభాసుపాలు చేసి దొంగే దొంగ దొంగ అన్నట్లు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ దుశ్చర్యలను ప్రతి గడపగడపకు చేరవేస్తామని ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీజేపీ విజయమే లక్ష్యంగా రామచందర్ రావు గారి నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు న్యాయవాదులు మర్రిపెల్లి సత్యమ్, అనుమల్ల కృష్ణహరి, జున్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## క్రైమ్ మిర్రర్ కథనానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందన

- కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన మునుగోడు రాజన్న.
- మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థినుల సమస్యలకు చెక్
- తన సొంత డబ్బులతో గదులు, బాత్రూంల నిర్మాణం చేయిస్తానని హామీ
- తన వ్యక్తిగత ఇంజనీర్లకు ఫోన్ చేసి రేపటి నుండి పనులు మొదలుపెట్టాలని ఆదేశం
- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.. విద్యార్థుల మనసులో దేవుడిగా నిలిచిన కోమటిరెడ్డి.

3లో



## వరి నారు ఎండకుండా బిందెలతో నీళ్లు పోస్తున్న రైతులు

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం రంగదాముని్నపల్లె గ్రామంలో సాక్షాత్తు గ్రామపంచాయతీ ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో కరెంటు సరఫరా లేక పంటలు ఎండుతున్నాయి. వరి నారు ఎండకుండా బిందెలతో నీళ్లు పోస్తున్న రైతులు. పది రోజులైన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విలువలు లేని రాజకీయం - ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం

**అనంతపూర్, జూలై 13(క్రైమ్ మిర్రర్):** విమర్శల పేరిట హద్దులు దాటి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న నేటి తరం రాజకీయం, ఇది ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరం మాత్రమే కాదు ప్రజల నమ్మకాన్ని కూడా కోల్పోయే అంశం.. ప్రజాస్వామ్యంలో విమర్శలు అవసరం కానీ అవి వాస్తవాలపై చేయాలి

**వాదనలు అవసరం... కానీ అవి విలువలతో సాగాలి !**

పోటీ అవసరం... కానీ అది పరస్పర గౌరవంతో జరగాలి!

అయితే ఈ మధ్యకాలంలో మన రాజకీయ పరిస్థితులు చూస్తే%ూ% ఇవన్నీ దూరమైపోయినట్టుగా అనిపిస్తుంది. చర్చలు అభివృద్ధి దిశగా కాక, వ్యక్తిగత దూషణల దిశగా పరిగెడుతున్నాయి. ప్రజాస్వామ్య వేదికలు మాటల యుద్ధ రంగాలుగా మారిపోతున్నాయి. ఇది అత్యంత ఆందోళనకరమైన పరిణామం!

**రాజకీయ వేదికలు -అభివృద్ధి చర్చలకు కాదు, వ్యక్తిగత దూషణలకు కేంద్రాలుగా?**

రాజకీయ నాయకుడు మాట్లాడే వేదిక అభివృద్ధిని చర్చించాలి, సమస్యలకు పరిష్కారాలను సూచించాలి.

కానీ ఈ రోజు వాస్తవ పరిస్థితి ఏమిటంటే %- %వేదికలు సమస్యలపై కాదు, ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలపై దాడులుగా మారాయి. అవమానకరమైన పదజాలం, కుటుంబాల మీద అసభ్యకరమైన వ్యాఖ్యలు, అసభ్యమైన విమర్శలు... ఇవే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రజలు అభివృద్ధిని ఆశిస్తూ ఓటు వేస్తే%ూ% నాయకులు విమర్శల అడ్డదారిలో వెళుతున్నారు

**ఏ పక్షమైనా అదే తీరు!**

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర చాలా కీలకం.

ప్రభుత్వం తప్పులు చేస్తే అవి గుర్తించాలి, ప్రజల తరపున ప్రశ్నించాలి. అలాగే అధికార పక్షం బాధ్యతాయుతంగా స్పందించాలి. కానీ ఇక్కడ చూస్తున్నది మాత్రం హద్దులు దాటిన మాటలు, వ్యక్తిగత విమర్శలు, అసభ్య పదజాలం. ఇది ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తోంది. విపక్షం విమర్శించాల్సిన వేదిక అసభ్య ప్రదర్శనలకు కేంద్రంగా మారుతోంది. అధికార పక్షం ప్రతిస్పందనలో మర్యాద కనిపించడంలేదు. ఈ రెండు పక్షాల తీరూ ప్రజాస్వామ్య పునాది అయిన విలువలను ధ్వంసం చేస్తోంది. లిఓటు కోసం తిట్లు %- % అధికారం నిలుపు కోవడానికి ఇక్కట్లు

**ఎన్నికలు అంటే అభివృద్ధిపై పోటీ కావాలి.**

సామాజిక సమస్యలపై ఎవరు మంచి ఆలోచనలు పంచుకుంటున్నారు, ఎవరు బలమైన విధానాలతో ముందుకొస్తున్నారు అన్నదానిపై ప్రజలు ఓటు వేయాలి.

కానీ ఇప్పుడు జరుగుతున్నదేంటి?

ఓటు కోసం తిట్లుపోటీ.

ఓటు కోసం వ్యక్తిగత దూషణలు.

ఓటు కోసం అసత్య ప్రచారాలు, తప్పుడు ఆరోపణలు. ఓటు కోసం అధికారం కోసం వ్యక్తిత్వ హననాలు

ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడం మాత్రమే కాదు, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడం కూడా ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

**ఈరోజుల్లో ప్రజలు చాలా చైతన్యవంతంగా మారారు.**

వారు గమనిస్తున్నారు %-% ఎవరు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు? ఎవరు వాస్తవాలను చెబుతున్నారు? ఎవరు వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారు అనేది, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను బహిరంగంగా చెప్పే స్థాయికి చేరుకున్నారు.

ఇది రాజకీయ నాయకులకు స్పష్టమైన హెచ్చరిక.

ఇకనైనా వాళ్ల మాటల తీరుపై జాగ్రత్త వహించాల్సిన సమయం ఆసన్నమైంది.

**విలువలు లేని రాజకీయం అంటే ఏమిటి?**



అభివృద్ధి ప్రస్తావన కాకుండా వ్యక్తిగత విమర్శలపై దృష్టిపెట్టడం

ప్రజల సమస్యలు మర్చిపోయి, ప్రత్యర్థుల వ్యక్తిత్వంపై దాడులు చేయడం

రాజకీయ విమర్శలు మర్యాద, సంస్కారం లేకుండా ఉండడం

అసభ్య పదజాలంతో విమర్శలు చేసి ప్రజల దృష్టిని మళ్లించడం

నైతికతను పక్కన పెట్టి అధికారాన్ని మాత్రంగా లక్ష్యంగా పెట్టుకోవడం

ఈ విధమైన తీరే ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు మోగిస్తుంది. పౌరుల విశ్వాసాన్ని కోల్పోయిన రాజకీయ వ్యవస్థ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు మాటల విలువ తెలుసుకోని నాయకత్వం %-% ప్రజాస్వామ్య పతనానికి సంకేతం ఒక నాయకుడి మాటలు లక్షల మందిని ప్రభావితం చేస్తాయి.

వారు మాట్లాడే మాటలు, వారి ఆలోచనలు వారి కార్యకర్తలను ,సామాన్య ప్రజలను చాలా ప్రభావితం చేస్తాయి అందుకే నాయకులు ప్రతి మాట మాట్లాడేముందు ఆలోచించాలి, విచక్షణతో వ్యవహరించా

విలువలతో కూడిన రాజకీయమే - ప్రజాస్వామ్యానికి బలమైన పునాది విమర్శలు వుండాలి - కానీ అవి నిజాలపై ఉండాలి.

వాదనలు కావాలి -కానీ అవి గౌరవంతో సాగాలి.

చర్చలు జరగాలి - కానీ అవి అసభ్య పదజాలానికి అతీతంగా ఉండాలి.

ఇలాంటివే ప్రజాస్వామ్యాన్ని బలంగా నిలబెడతాయి.

మాటల కించపరిచేవిగా కాక -మార్గదర్శకాలుగా మారాలి

విమర్శలు అప్రజాస్వామికంగా కాక -ఉత్తమ పరిష్కారాలకై ఉండాలి

రాజకీయ నాయకులు వ్యక్తిగత విమర్శలపై కాక - ప్రజల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

రాజకీయ వేదికలు తిట్ల పోటీకి కాదు మంచి ఆలోచనలకి అభివృద్ధి కి పోటీగా మారాలి

ఈ మార్పు ఎప్పటికైనా జరగాలి.

ఇప్పటికైనా రాజకీయ నాయకులు అత్మ విమర్శ చేసుకోవాలి.

ప్రజల శ్రేయస్సు కోసం విలువలతో కూడిన మార్గాన్ని ఎంచుకోవాలి. నైతిక విలువలు లేని రాజకీయ నాయకుడు ఎప్పటికీ ప్రజలు మెచ్చే నాయకుడు కాలేడు



**జి. అజయ్ కుమార్ సామాజిక విశ్లేషకులు**

# నెలాఖరులోగా 'స్థానిక' రిజర్వేషన్లు!

రిజర్వేషన్లపై స్పష్టత రాకపోవడంతో ఏడాదిన్నరగా గ్రామపంచాయతీ లు, ఏడాది కాలంగా జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాజాగా బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావడంతో ఇక ఎన్నికల నిర్వహణకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈనెలాఖరులోగా పరిషత్‌లకు, పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారైతే ఆగస్టులో తొలుత పరిషత్ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామపంచాయతీ ల ఎన్నికలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

**మండలం యూనిట్‌గా రిజర్వేషన్లు**

బీసీలకు 42శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతంతో పాటు అన్ని కేటగిరీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం అమలుచేయనుంది. ఆర్డినెన్స్ విడుదలైన వెంటనే పంచాయతీరాజ్ కమిషనర్ ద్వారా రిజర్వేషన్ల కోటా, కేటాయింపులకు ఉత్తర్వులు విడుదల చేసేందు కు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే కలెక్టర్లు, ఆర్డీవోల నేతృత్వంలో రిజర్వేషన్లు ఖరారు చేసి ఆ తరువాత ప్రకటిస్తారు. జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ పదవులకు జిల్లా యూనిట్ గా, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవులకు మండలం యూనిట్‌గా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గ్రామం యూనిట్‌గా రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా ఈ పదవులన్నింటికీ రిజర్వేషన్లు ప్రకటిస్తారని, రిజర్వేషన్ల ఖరారు పూర్తయ్యాక రాష్ట్ర ఎన్నికల సం ఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుందని భావిస్తున్నారు. తాజాగా, సమాచారం ప్రకారం ఆగస్టులో పరిషత్‌ల ఎన్నికలు పక్కాగా జరుగుతాయని, ఆగస్టు చివరి వారం లేదా సెప్టెంబరు మొదటి వారంలోపు గ్రామపంచాయతీల ఎన్నికలు కూడా పూర్తవుతాయని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

# ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని గ్లోబల్ కంటి ఆసుపత్రి చౌటుప్పల్ వారి సౌజన్యంతో సోమవారం ఉదయం 8 గంటలకు నిర్వహించబడుతుందని సెంటర్ నిర్వాహకులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కంటి పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.

# ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ పాత్ర ఎనలేనిది..

- నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్..
- మండల యూత్ కాంగ్రెస్ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్ అన్నారు.ఆదివారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకుల విస్తృత సమావేశాన్ని మావేశాన్ని సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి,రాష్ట్ర యుత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ అహ్మద్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఇంచార్జీలు రామచంద్రారెడ్డి,అరవింద్ చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు మోతుకుపల్లి మహిపాల్ రెడ్డి,అసెంబ్లీ ఇన్చార్జి మహమ్మద్ అబ్దుల్ వసీం ఆదేశాలతో మండల యూత్ కాంగ్రెస్ కమిటీ,గ్రామ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులను విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎంపిక చేయడం జరిగితుందన్నారు.ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ నాయకుల్లో,కార్యకర్తల్లో ఉందంటూ ఇదే విశ్వాసం ఎప్పటికీ ఉండాలని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ పాత్ర ఎనలేనిదన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చెందిన ప్రతి అభ్యర్థికి భారీ మెజారిటీతో విజయాన్ని అందించేలా యువజన కాంగ్రెస్ నాయకులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్,చేవెళ్ల అసెంబ్లీ శబర్ నాథ్ రెడ్డి,మండలయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాండు రంగారెడ్డి,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ మల్కయ్య, అమ్మిర్, రాజు, బుజంగం, అద్నన్, జీ. మధు సుధన్ గౌడ్, ఏక్బాల్, కృష్ణ, మల్లేశం, మీరాజ్, కిరణ్,సంతోష్ చారి, నవీన్, వెంకటేష్ గౌడ్, మ్యూజిప్, వెంకటేష్, విజయ్ కుమార్, శ్రీనివాస్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్ కథనానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందన



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** పిలిస్తే పలికే దేవుడిలా వరాలు ఇస్తున్నాడు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తన నియోజకవర్గంలో పేదల బ్రతుకులు చిగురించాలని, విద్యా వైద్యం, ప్రజల సమస్యలపై నిత్యం సైనికుడిలా పని చేస్తున్న రాజన్న, మరో సామాజిక సేవా కార్యక్రమాన్ని ముందేసుకొని ప్రజల్లో తనకంటూ ఓ బ్రాండ్ ను ఏర్పరుచుకున్నారు. తల్లి సుశీలమ్మ ఋణం తీర్చుకుంటూ, ఫౌండేషన్ పేరిట లక్షల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు. తన నియోజకవర్గంలో ఏ మూలన ఏ సమస్య ఉన్నా మరుక్షణం ఆలోచించకుండా చర్యలు తీసుకునే రాజగోపాల్ రెడ్డికి జనం నిరాజనాలు పడుతున్నారు. కంటతడి పెట్టిస్తున్న కస్తూరిబా కష్టాలు అనే క్రైమ్ మిర్రర్ కథనంపై కోమటిరెడ్డి స్పందించారు. మర్రిగూడ మండల కేంద్రంలో కంటి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆయన, వార్త కథనాన్ని చూసి కస్తూరిబా విద్యాలయాన్ని సందర్శించారు. 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినికి 15 వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి 10వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థినికి 7500 రూపాయలను నగదు బహుమతిని అందించి, విద్యార్థులను శాలువాతో సన్మానించి, మెమెంటో అందించారు. కేజీబీవీకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, సిబ్బంది విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కేజీబీవీ అంతా కలియతిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉండడం, సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేవని, సిబ్బంది విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ప్రధానమైనవి బాత్రూమ్స్ సమస్య, డార్మిటరీ హాల్స్ సమస్య, విద్యార్థినులు పడుకోవడానికి సరిపడా రూములు లేవని, ఒక్కో రూములో 60 మంది విద్యార్థినులు పడుకోవాల్సి వస్తుందని తెలుసుకున్నారు. వెంటనే చలించిన రాజన్న తన సొంత నిధులతో ఖాళీగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ పై, నాలుగు రూములు నిర్మించి ఇస్తానని, బాత్రూమ్స్ కూడా సరిపడా వెంటనే నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. తక్షణమే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి రేపటినుండే నిర్మాణ పనులు మొదలుకావాలని ఆదేశించారు. వంటశాలకు వెళ్లి వండిన భోజనాన్ని తనిఖీ చేసి, సరిగ్గా వండుతున్నారా లేదా అని ఆరా తీశారు. తరగతి గదులకు వెళ్లి డార్మెటరీ హాల్స్ ను పరిశీలించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను కల్లారా చూశారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినుల తరగతి గదికి వెళ్లి, ప్రభుత్వ విద్యను కాపాడడానికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, పేద విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా ఉండడానికి తాను నగదు బహుమతిని అందిస్తున్నానని, ఈ సంవత్సరం పదవ తరగతి పఠించే విద్యార్థినిలు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు, తాను ఇచ్చే నగదు బహుమతిని కూడా పెంచుతానన్నారు. పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 25వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 15వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు అందజేస్తానన్నారు. తాను కల్పించే ఈ ఆర్థిక ఆసరాతో మీరు పైచదువులు చదవడానికి, తల్లిదండ్రుల పైన ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. తమ సమస్యను విని వెంటనే పరిష్కరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, షేక్ హ్యాండ్ ఇవ్వడానికి పోటీపడ్డారు విద్యార్థినులు. సమస్య తెలియగానే స్పందించి పరిష్కార మార్గం చూపుతూ, అధికారులను ఆదేశించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కథనంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అధికారులు స్పందిస్తూ క్రైమ్ మిర్రర్ ప్రతినిధులకు ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు తీసుకున్నారు.



# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ

**రామడుగు, జూలై 13(క్రైమ్ మిర్రర్):** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనేరుపల్లెలో గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసు వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండలాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం సాంబయ్య పల్లె గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో చేపడుతున్న 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, అనుమల్ల సత్యం, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, కట్టెకోల లక్ష్మణ్, చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, ఉదారం వేణు, గజ్జెల అశోక్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, ఆవుల కనుకయ్య, జాడి రాజు , గొల్లె సంపత్, బండారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తా...



**భద్రాద్రి కొత్తగూడెం జులై 13** నాకు న్యాయం జరిగే వరకూ చివరి దాకా పోరాటం చేస్తానని లాయర్ చేతిలో మోసపోయిన మహిళ తెలిపారు. ఆదివారం భద్రాచలం హరిత హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసు విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నాయని దాని వల్లనే అన్ని కోణాల్లో కేసును పూర్తిస్థాయిలో విచారించకుండానే హై కోర్టులో కొట్టివేశారని ఆమె ఆరోపించారు. తప్పు చేసిన వ్యక్తిని కొందరు దగ్గరుండి కాపాడుతున్నారని దీనిని ఉపేక్షించేది లేదని ఆమె అన్నారు. దీని విషయంలో మరోసారి పై కోర్టుకు వెళ్తానని ఆమె తెలిపారు. న్యాయవాది తనతో పాటు పలువురు మహిళలను కూడా వంచించాడని, నా విడాకుల కేసు విషయంలో వెళ్ళిన విషయంలోనూ పెళ్లి చేసుకుంటారని నమ్మించి మోసం చేశాడని ఆమె అన్నారు. అంతే కాకుండా తన వద్దనుంచి రూ.4 లక్షల వరకు డబ్బులు తీసుకున్నాడని,అతని వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తాను తీసుకోలేదని తెలిపారు.. నేను ఇచ్చిన కంప్లైంట్ ను కూడా పోలీస్ అధికారి మార్చారని ఆరోపించారు. ఇందులో ఏమీ జరిగిందో ఏమో నాకు కోర్టులో అన్యాయం జరిగిందని చెప్పారు.. కేసు విషయంలో ఎఫ్ఐఆర్ విషయంలో పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కొందరు పోలీసు అధికారుల తో పాటు కొంత మంది హై కోర్టు లో ఉన్నత స్థాయిలో ఉన్నవారు నిందితుడు వైపు ఉన్నారని దాని వల్లనే కేసు నీరుగారిందని ఆమె విమర్శించారు. నిందితుడికి కఠినమైన శిక్ష పడే వరకు తన వద్ద ఉన్న ఆధారాలతో పోరాటం చేస్తూనే ఉంటానని, దీనికి అందరూ సహకరించాలని ఆమె కోరారు...

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరిష్



**రామడుగు, జూలై 13(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఈ నిర్ణయంతో బీసీలకు విరివిగా రాజకీయ అవాకాశాలు పెరుగుతాయని రాజకీయాలలో బీసీల దశ మారనుందని వ్యక్తం చేస్తు చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజి ఎంపీపీ జవ్వాజి హరిష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపీణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటి చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, దేశరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోల రమేష్, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, ఆల్గీ చైర్మన్ ఉప్పు అంజనీప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమీటి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ తడగొండ హన్మంతు, మాజి మార్కెట్ కమీటి చైర్మన్ కొమురయ్య, మాజీ ఎంపిటీసి మడ్డి శ్యామ్, మాజీ సర్పంచ్ కాడె శంకర్, మార్కెట్ కమీటి డైరక్టర్లు స్వామి, బాబు, ఎల్లయ్య, శేఖర్, లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పర్శారం, మైనర్టి సేల్ అధ్యక్షుడు ఆసిఫ్, క్రిష్ణ, కర్ణ శ్రీను, నర్సింగ్ బాబు, బాపిరాజు, నర్సింహ రెడ్డి, బువన్ గౌడ్,కటుకం మనీష్, పూసల వేణు, చొప్పదండి అనిల్, మీల్కి, వర్దన్ తదితరులు పాల్గోన్నారు.

# నూతనంగా ఎన్నికైనా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు గుర్తింపు పత్రం

**కోదాడ జులై 13. ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ, :ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగిన రాష్ట్ర ఎక్సక్యూటివ్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహ రావు మాట్లాడుతూ మాకు అన్ని విధాలుగా సాయసహకారాలు అందించిన రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సహకారంతో జిల్లా కబడ్డీ క్రీడాకారులని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుతాం అని అన్నారు. అదే విదంగా మా పై నమ్మకం తో మాకు బాధ్యతలు అపగించిన రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు కాసాని వీరేష్ కి, మహేందర్ రెడ్డికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ
- ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ) రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు. ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టాఫర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రాజేంద్రప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ తునికిపాటి చారి అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు.మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్ కార్యదర్శులుగా అంబాల రామారావు అంగిడి బిక్షం కొత్త వెంకట రెడ్డి ఉల్లంగి పద్మ షేక్ అఫ్జల్ ఉల్లోజు వెంకన్న రామాంజనేయులు జంపని అంజయ్య బొల్లికొండ పాపయ్య కుక్క సత్యం వడిత్యా రాజేష్ నాయక్ చెరుకూరి శ్రీలక్ష్మి కాలింగ్ గురువయ్య మందడి వెంకటేశ్వర్లు కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని వారి ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు. చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి దిక్కులేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా..? అని సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు.కత్తి మనవాడి చేతిలో ఉంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని డబ్బు మనదైతే ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టి పోయారని సోమయ్య ఆరోపించారు.కేసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని రానున్నరోజుల్లో ముసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయడని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార?ండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తూడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా..? మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు. మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత? అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని గడ్డిపోచల్లా తీసిపారేయకండని గడ్డిపోచలన్నీ ఏకమైతే ఏం జరుగుతుందో చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు. సామరస్యంగా సౌమ్యంగా అడుగుతున్నాం. ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని ఇప్పటిదాకా సంయమనం పాటించామని తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో ఎలా తిరుగుబాటు చేశారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్య హితవుపలికారు.

# నూతనకల్ మండల సమగ్ర అభివృద్ధి ని చేపట్టాలని న్యూడెమోక్రసీ నిరసన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారిగా తుంగతుర్తి నియోజకవర్గం కు విచ్చేస్తున్న సందర్భంగా నూతనకల్ మండల సమగ్ర అభివృద్ధికి హామీ ఇవ్వాలని కోరుతూ సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పలు సమస్యలతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగయ్య, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ నూతనకల్ మండలం అనేక సంవత్సరాలు నుండి అభివృద్ధికి దూరమైందని, అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటు ను అందించాలని కోరారు.జెన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి భూములను గత 40 సంవత్సరాల పైగా రెండు వేల ఎకరాల భూములను కొనుగోలు చేసుకుని చిన్న, సన్న కారు రైతులు సేద్యం చేసుకుంటున్నా పాలకులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని,దీనితో రైతు బంధు,రైతు బీమా లాంటి పథకాలకు ,భూమి హక్కుల కు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్, గురుకుల పాఠశాలలు లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడుతూ లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆర్థికంగా క్రింది స్థాయి కుటుంబాలు కుంచించకపోతున్నాయని అన్నారు. వివిధ గ్రామాలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ప్రయాణం చేయాలంటే ప్రజలు నాన అవస్థలు పడుతున్నారని, తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ హాస్పటల్ ను 30 పడకలగా మార్చాలని, నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత బిల్డింగులు, మినీ మార్కెట్ యార్డ్, బస్టాండ్ నిర్మించాలని కోరారు. మెయిన్ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేడు జరగబోయే బహిరంగ సభలో హామీ ఇస్తూ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, జట్టంగి వీరమల్లు, గడ్డం శ్రీను,ఇరుగు ప్రవీణ్, జటంగి సతీష్,పంతం సుధాకర్,వెంకటమ్మ,భద్రమ్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భక్తి భావం కలిగి ఉండాలి : లక్ష్మారెడ్డి

**కోదాడ జులై 13 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: గణపవరం గ్రామ ప్రజలు స్వామి వారి భక్తులు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భక్తి భావంతో కలిగి స్వామిని పూజించాలని వరవర రంగనాయక స్వామి దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వేంచేసియున్న వరవర రంగానాయక స్వామి దేవాలయంలో పవిత్రోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం దేవాలయ ప్రాంగణంలో ద్వారా తోరణ పూజ మూర్తి కుంభ ఆరాధన మూలమంత్రం హెూమం నిత్య పూర్ణాహుతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా కనులకు విందుగా న మూలమంత్ర హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే నిత్య పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ వేద పండితులు యాజమాన్యులకు భక్తులకు వేద ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వరవర రంగనాయక స్వామి దేవాలయంలో గత ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పవిత్రోత్సవ కార్యక్రమాలను గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించామని ప్రతిరోజు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ని దర్శించుకొని తీర్థప్రసాదములు స్వీకరించారని తెలిపారు ఈ పవిత్సోవం కార్యక్రమం వలన గ్రామానికి గ్రామ ప్రజలకు శు భం కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ధర్మకర్తలు బల్గూరి సైదులు ,ఉల్లి నాగలక్ష్మి , లింగంపల్లి బిక్షం శ్రీ సాయిని సీతయ్య , కంపసాటి నాగేశ్వరరావు, కుక్కడపు గురవయ్య ,ఎక్స్ ఆఫీషయా నెంబర్ నల్లతీగ కృష్ణమాచార్యులు గ్రామ పెద్దలు ఇర్ల సీతారాంరెడ్డి, దేవా ,పుష్పమ్మ ,మంగమ్మ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## 8 మంది పేకాటరాయుళ్ల పట్టివేత

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం బడంగ్పేట్ లోని ఆర్ఎంఆర్ కాలనీలో డబ్బులు పందెం వేస్తూ పేకాట ఆడుతున్నారన విశ్వసనియ సమాచారంతో మీర్పేట్ పోలీసులు మరియు ఎల్బీనగర్ ఎస్ఓటి సిబ్బంది కలసి సంయుక్తంగా రైడ్ చేయగా అక్కడ 8 మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించి, వారందరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కేసు నమోదు చేసి వారి నుండి రెండు సెట్ల ప్లేయింగ్ కార్డులు, నగదు 4, 54, 300 రూపాయల తోపాటు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## క్రీడా విజేతలకు ట్రోఫీ, నగదు అందజేత

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ నగర్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ మ్యాచ్లో విజేతగా నిలిచిన అంబేద్కర్ నగర్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన ప్రథమ ప్రైజ్ మనీ తో పాటు ట్రోఫీ అందజేయడం జరిగింది. సెకండ్ ప్రైజ్ ను అంబేద్కర్ నగర్ ఢిల్లీ కాపిటల్స్ జట్టుకు వంక మధు సెకండ్ ప్రైజ్ అందజేయడం జరిగింది.




# నేడు జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు ను విజయ వంతం చేయండి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాలి వీరయ్య, వీరభద్రమ్మ ఫంక్షన్ హాలులో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే చేయూత పెన్షన్ దారులు జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల ఇన్చార్జి లు ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి కొండ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ప్రకటించిన దివ్యాంగుల పెన్షన్ 4016నుండి 6016 పెంచాలని, ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు కు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు హాజరు కానున్నారు అని మండల చేయిత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్,జిల్లా ఇన్చార్జ్ గడ్డం ఖాసిం,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా బివిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ములకలపల్లి నగేష్, బాణాల వీరారెడ్డి, పాండవుల లింగయ్య, బూడిద రామచంద్రు,పోలె పాకరవి ,వెంకన్న కొన తం కృష్ణారెడ్డి , కేసోజువెంకటాచారి, జక్కుల వెంకన్న, మట్టే చంద్రయ్య బాల మల్లు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కంటికి రెప్పలా సుంకిరెడ్డి సేవలు

- కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి శాశ్వత పరిష్కారం
- సుంకి రెడ్డి సేవలను కొనియాడుతున్న నియోజకవర్గ ప్రజలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్.. శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య, శస్త్ర చికిత్స శిబిరం ఆదివారం ముగిసింది. తొమ్మిది రోజులుగా మొత్తం 6వేల మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా 4400 పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 3వేల మంది వరకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మందికి విజయవంతంగా ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశారు. ముగింపు కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా ఏర్పాటు చేసిన కంటి శిబిరానికి వచ్చిన ప్రజల స్పందన చూసి నియోజకవర్గం వ్యాప్తంగా ఈ కంటి శస్త్ర చికిత్స శిబిరాల అవసరం చాలా ఉందని గమనించి మండలాల వారిగా చాలా మంది నిరుపేదలు ఆర్థిక సమస్యలతో కూడా కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచిత అద్దాలు పంపిణీ చేస్తూ, నిరుపేదలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేస్తూ వారికి చూపుకి భరోసానిచ్చే విధంగ ముందుకు సాగుతున్నామని రాఘవేందర్ రెడ్డి చెప్పారు. కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన శిబిరానికి ఇంత పెద్ద ఎత్తున హాజరైన ప్రతి వ్యక్తికి దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని, ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తూ నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కల్వకుర్తికి సుంకిరెడ్డి లాంటి నాయకుడు కావాలి నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్, చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి లాంటి నాయకుడు ఎంతో అవసరం ఉందని, ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే వ్యక్తి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని మహిళలు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, ఆలయాలు, ఫిల్టర్ వాటర్, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు ఇలా చెప్పుకుంటూ పోతే అడిగిన వారికి కాదనకుండా సహాయం చేసే గుణం ఒక్క సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికే ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, రాఘవేందర్, నాగిళ్ల శివ, శ్రీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్కల కాశినాథ్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నియమితులైన ఆర్కల కాశి నాథ్ రెడ్డి. మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్కల కాశీనాథ్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోరెడ్డి భాస్కర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి, ఆర్కల కామేష్ రెడ్డి, సప్పిడి జంగా రెడ్డి, జెనిగె జంగయ్య యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దల కృష్ణ, పోరెడ్డి సుధాకర్ రెడ్డి, సిద్దల మహేష్, పోరెడ్డి సురేందర్ రెడ్డి, పోరెడ్డి జంగా రెడ్డి, సప్పిడి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



# భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపు

**భద్రాద్రి కొత్తగూడెం జులై 13:** జూలై 14, 15, 16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజులపాటు మెగా ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఆధార్ కార్డులలో పేరులో తప్పులు, పుట్టిన తేది, చిరునామా, లింగం, ఫోటో, మొబైల్ నంబర్, ఐరిస్, ఫింగర్‌ప్రింట్ వంటి బయోమెట్రిక్ వివరాలలో సవరణలు చేయించుకోవచ్చు. అలాగే ఇప్పటివరకు ఆధార్ నమోదు చేయించుకోని పిల్లలు, వృద్ధులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ నమోదు చేసుకోవచ్చని సూచించారు. అయితే ఆధార్ సవరణలు చేయించుకోవాలనుకునే వారు సంబంధిత నిర్దేశించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం




కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి, క్యూలైన్, కౌంటర్లు, సహాయక బృందాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకుని తమ ఆధార్ సమాచారం సరిచేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# మీ పార్టీలో గల దెయ్యాలను వెళ్లగొట్టండి

- **42 శాతం బీసీ రిజర్వేషన్లను ఓర్వలేక పోతుంది బి ఆర్ ఎస్....**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బి ఆర్ ఎస్ పార్టీ లో దెయ్యాలు ఉన్నాయని చెప్పినట్లుగా ఒక మంచి మంత్రగాడిని పిలిపించి వెళ్లగొట్టాలని ఆ దెయ్యాలు పోతే ఈ రాష్ట్రం బాగుపడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులతో కలిసి మాట్లాడారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుని 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిస్తే అది చూసి ఓర్వలేని బి ఆర్ ఎస్ నాయకులు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిన తర్వాత కేసీఆర్ గారు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితుని ముఖ్యమంత్రి చేయలేదని కెసిఆర్ క్యాబినెట్లో ఉప ముఖ్యమంత్రి ఉంటే తీసివేసి బీసీ మంత్రి ఈటెల రాజేందర్ ని తీసివేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు జడ్పిటిసి లకు ఎంపీటీసీ లకు సర్పంచులకు అందరికీ



సమచిత స్థానం కల్పిస్తుందని బీఆర్ఎస్ పార్టీలో మంత్రులకు సీఎంను కలవడానికి అవకాశం లేకుండే ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, బి కృష్ణ మాజీ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి శరవంద ఎల్ఐసి కృష్ణ ఎస్.కె షఫీ ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ డాక్టర్ లతీఫ్ ఎన్ ఎస్ యు ఐ అస్లాం ఇర్ఫాన్ వసీం మన్సూర్ ఆలీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా 'క్రెడాయ్' అసోసియేషన్ అధ్యక్షులుగా బండి కిషోర్ ఏకగ్రీవం

**ఖమ్మం జులై 13 :** ఖమ్మం జిల్లా క్రెడాయ్ ( కాన్ఫడరేషన్ అఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా) అధ్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బండి జయకిషోర్ హెూటల్ యస్ పార్క్ నందు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ తో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఖమ్మం పట్టణ ప్రముఖులు, బ్యాంకు ఉన్నతా అధికారులు, బిల్డర్ లు బండి కిషోర్ ని ఘనంగా సన్మానం చేసి పలువ్నురు వక్తలు కిషోర్ ని ప్రశంసించారు. న్యాయశాస్త్రం లో పట్టభద్రుడైన కిషోర్ గడిచిన ఇరువైఐదు సంవత్సరాలుగా నిర్మాణరంగంలో సేవలు అందిస్తున్నారు. నాణ్యమైన కనస్ట్రక్షన్ తో పాటు విలువలతో కూడిన వ్యాపారం చేయాలని నిర్మాణ రంగంలో ఎంతో మార్పు కు శ్రీకారం చుట్టారు బండి కిషోర్. బిల్డర్స్ సమస్యలను పరిష్కరిస్తూ ఈ రంగంలో అనుబందంగా ఉన్న వృత్తులను, వ్యాపార్నులను,కార్మికరంగాన్ని ప్రోత్సాహిస్తు రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా క్రెడాయ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళడంలో బండి కిషోర్ పాత్ర ప్రశంసనీయం. ఖమ్మంలో ప్రాపర్టీ షోలు నిర్వహించి



నిర్మాణరంగానికి ఒక వన్నేతీసుకొని వచ్చి ఖమ్మం పట్టణం ఖ్యాతి తెలంగాణ రాష్ట్రానికి చూపించి మన్ననలు పొందారు.అంతేకాదు ఇంటినిర్మాణంలో వ్యాపారం చేయడం ముఖ్యం కాదు సమాజసేవలో మేము సైతం ముందు ఉంటాముఅని ఇటీవల మున్నేరు వరదల్లో ఖమ్మం తల్లడిలినప్పుడు తక్షణమే స్పందించి మొట్టమొదటి గా అసోసియేషన్ తమ వంతు సహయంగా నీరు,ఆహారం, దుస్తులు, వస్తువులు, వంటసామగ్రి ప్రతీఒక్కరి బాదిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని జిల్లా మంత్రులు,ఉన్నత అధికారుల మన్ననలు ,ప్రశంసలు అందుకొంది ఖమ్మం జిల్లాక్రెడాయ్. దీనిలో భాగంగా నే బండి కిషోర్ సేవలను పరిగణనలోకి తీసుకుని తిరిగి మూడవసారి అద్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా చెరుమిల్లి.వెంకటేశ్వర రావు,కోశాధికారి గా వేములపల్లి.నగేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పల్లెర్ల రమేష్, రాష్ట్ర యూత్ సెక్రటరీ గా కొదుమూరి ఉమేష్ మరియు జిల్లా కమిటీ ని ఎన్నుకొన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ ఇంజనీర్, వ్యాల్యువర్ బోళ్ళ.ప్రభాకర్ రెడ్డి ఎల్ ఐ సి ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లోడిగ వెంకన్నయాదవ్ బండి కిషోర్ ను ఘనంగా సన్మానం చేశారు.

# కాలనీ సమస్యలను పరిష్కరిస్తా




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న డ్రైనేజీ మరియు స్ట్రీట్ లైట్ సమస్యలను తెలుసుకొని తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారాన్ని చూపుతానని హామీ ఇచ్చిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప్ రెడ్డీ, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ కార్యవర్గ సభ్యులు రాంజీ నాయక్, వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వినోద్ నాయక్, రామ్ రెడ్డి, సందీప్ రెడ్డీ, నరసింహ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అంశ బొడ్రాయి పండగ

- **నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారు**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శీతలంబ బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామంలో అరిష్టం ఏర్పడినప్పుడు, కలరా, మశూచి లాంటి వ్యాధులు ఆ ఊర్లోకి ప్రవేశించకుండా గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట చేస్తారని, దీనిని మహాలక్ష్మి అంశగా భావిస్తారని ఈ బొడ్రాయి ప్రతిష్ఠిస్తే ఆ గ్రామానికే చలువ చేకూరుస్తుందని అన్నారు. నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారని, ఇది గ్రామానికి ధ్వజస్థంభం లాంటిదని, ఈ బొడ్రాయి ప్రతిష్టించే ఆ గ్రామంలోని ప్రజలకు శుభం చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే పెళ్లిళ్లు చేసుకుని వెళ్లి వేరే చోట ఉండే ఇంటి ఆడపడుచులందరినీ పిలిపిస్తారని ఆడపడుచుల ఆశీస్సులు గ్రామానికి కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, ఇమ్ము, రాము గౌడ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఈసారి జన్మదిన వేడుకలకు బండి రమేష్ దూరం.

**పారిశ్రామిక వాడ, కల్తీ కల్లు మృతులకు ఆత్మశాంతి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన బండి రమేష్**

**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనలో, హైదర్ నగర్ లో కల్లు తాగి మృతి చెందిన బాధితులకు సంతాపసూచకంగా ఈసారి తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



ఈనెల 15వ తేదీ (మంగళవారం) తాను జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని బండి రమేష్ ప్రకటించారు. ఇటీవల ఐ డి ఏ పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో భారీ రియాక్టర్ పేలిన సందర్భంగా జరిగిన పేలుడు ఘటనలో 52మంది, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లో కల్లు తాగి 9 మంది మరణించిన నేపథ్యంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదన్నారు. ఆయా మృతులకు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు బండి రమేష్ తెలిపారు.

# ఫిరోజ్ గూడ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ డివిజన్ పరిధిలోగల ఫిరోజ్ గూడా లో ఆదివారం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.



# ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలి

- **అందరికి అన్ని రంగాలలో అవకాశాలు కల్పస్తుంది హైదరాబాద్ నగరం**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ (ఎస్ఈఏ) ఆధ్వర్యంలో యువజన విభాగం వారు ' యువ ధ్వని 2025 ఉద్యోగ మేళా ' హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. 40 కంపనీల ప్రతినిధులు స్టాల్స్ ను ఏర్పాటు చేసారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. అన్ని స్టాల్స్ ను పరిశీలించి వివిధ కంపనీల ప్రతినిధులతో మాట్లాడి, ప్రోత్సహించి కొంతమందికి ఉద్యోగాలలో అవకాశం వచ్చినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమంలో సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, యువ ధ్వని ప్రతినిధులు యామిని కాళీమాత, చంద్ర కాళీమాత, పవన్ తివారి, సత్య రాయప్రోలు, చంద్ర మౌళి, ప్రసన్న హరి, శరన్ కందాల, ఎస్ఈఏ సభ్యులు, యువజన విభాగం, వివిధ కంపెనీల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి మరణించిన, చికిత్స తీసుకుంటున్న కుటుంబాలను పరమర్శించిన

**సిపిఐఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ప్రాంతంలోని హైదర్ నగర్ లోని షంషిగూడ కల్లు కంపౌండ్ లో కల్తీ కల్లు తాగి ఇప్పటి వరకు 09 మంది మరణించారు. కొంతమంది చికిత్స తీసుకుంటున్నారు. వారి కుటుంబాలను సీపీఎం పార్టీ కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని కుటుంబాలను పరామర్శించారు. వాళ్లు మాట్లాడుతు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రయివేట్ హాస్పిటల్ లలో వైద్యం తీసుకుంటున్న బాధితులకు ఉచితంగా మెరుగైన వైద్యం అదించాలని అన్నారు. ఈ డిమాండ్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్కారం చెయ్యాలి అన్నారు.

1. కల్తీ కల్లు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి
2. కల్తీ కల్లు తాగి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు కల్లు కంపౌండ్ యాజమాన్యం లేదా ప్రభుత్వం ఇవ్వాలి.
3. కల్తీ కల్లు కలిసిన కంపౌండ్ మూడు కంపౌండ్ యాజమాన్యల పై హత్య నేరం కింద కేసు లు నమోదు చెయ్యాలి
4. ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
5. తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్తీ కల్లు లేకుండా చర్యలు తీసుకోవాలి %డ% ఎక్సైజ్ అధికారులు ప్రతిరోజు రెండు పూటలా తనిఖీలు చేయాలి. లేని పక్షం లో బాధితులను సమీకరించి వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉదృతం చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా బోనాల పండుగ

**హాజరైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్ లో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దుండిగల్ శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ బోనాల జాతర

**కుత్బుల్లాపూర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మహా గణపతి సప్తమాతృక సహిత ఆలయ దుర్గమ్మ తల్లీ జాతరలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంభంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చినంగి వెంకటేష్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, ఆకుల ప్రేమ్, గోపాల్ రెడ్డి, కావాలి గణేష్, పండుగ శ్రీశైలం, గోపాల్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 13 (క్రైమ్ మిర్ర) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో శ్రీ శ్రీ దుర్గమ్మ దేవి బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు.అనంతరం కంద్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి శ్రీ శ్రీ సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుండిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్. వేంకటేశం,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి గణేష్,లింగం గౌడ్,ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేష్,అమరం ముత్యం రెడ్డి ,కొత్తపేట శ్రీను,నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు గార్లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకుడు, ఎస్సీ కాలనీకి చెందిన బొందలవాడ నారాయణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి ఆర్థిక సహాయంగా రూ.20,000ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,%a%వైయస్సార్సీపీ ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు. ఈ సహాయాన్ని నారాయణ కుమారుడు మహేష్‌కు అనంతపురంలోని ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో అందజేశారు.



# నిరుపేదలు నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

**టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు**

**కుత్బుల్లాపూర్, జులై 13 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదల నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్.కె వలి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో గల కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీలో రామ్ రాజ్ హాస్పిటల్ నిర్వాహకులు డా.ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, షుగర్, థైరాయిడ్, టిబి, చర్మ వ్యాధులు, కాలేయ సమస్యలు, రక్తపోటు, తలనొప్పి, రక్తహీనత, చాతులనొప్పి, అజీర్ణ సమస్యలు, మూత్రంలో మంట, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, పీడియాట్రిక్స్, ఫల్మోనాలజీ, అనస్తీసియా, గ్యాస్ట్రోఎంటరాలజీ, నెఫ్రాలజీ, మోటాలజీ, డెర్మటాలజీ, డయాలసిస్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, ఇఎన్టి, ప్లాస్టిక్ సర్జరీ, జనరల్ సర్జరీ, ఫిజియోథెరపీ వంటి టెస్టులను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్.కె వలి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వైద్యులు



చెప్పిన విధంగా పాటించి వారి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జనరల్ చెకప్ చేపించుకోవాలని, అలా చేపించుకోవడం వలన శరీరంలో ఏఏ వ్యాధులు ఉన్నాయో బయటపడతాయని, వాటి వలన త్వరగా చికిత్స చేయించుకోవచ్చని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒకరు తమ తమ ఇండ్లలో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా ఉంచి చెత్తబుట్టలో వేయాలని తద్వారా ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సౌజన్య, ఆర్తి, నరేష్, టు బిహెచ్కె సొసైటీ క్యాషియర్ యాదగిరి, కైసర్ నగర్ మహిళా మండలి అధ్యక్షురాలు జె సరిత యాదవ్, సాజిద్, ఖయ్యూం, రాజేష్, సయ్యద్ షఫీ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసిఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే విమర్శలు

**కల్వకుర్తికి జైపాల్ యాదవ్ చేసిన అభివృద్ధి శూన్యం**

**వచ్చే మూడేళ్లలో మోడల్ నియోజకవర్గంగా కల్వకుర్తి**

**కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కసిరెడ్డి నారాయణరెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కల్వకుర్తిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చేసిన ఆరోపణలపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కల్వకుర్తి అభివృద్ధిని చూసి జైపాల్ యాదవ్ సహించడం లేదని కల్వకుర్తి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. పాత గోడలకు కొత్త రంగులు అని మాట్లాడిన జైపాల్ యాదవ్ అచ్చంపేట, జడ్చర్ల, నాగర్ కర్నూల్ లో వంద పడకల ఆసుపత్రులు ఎప్పుడో పూర్తయి కొనసాగుతున్నాయని.. మరి కల్వకుర్తిలో ఎందుకు ఇంకా శంకుస్థాపనకు పరిమితమైందని ప్రశ్నించారు. కల్వకుర్తికి 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ ఏమీ అభివృద్ధి చేశావు చూపించాలన్నారు. నీవు 15 సంవత్సరాల్లో చేయని



అభివృద్ధి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా 18 నెలల్లో చేసి చూపించారని కొనియాడారు. జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చెరుకూరు వద్ద కె ఎల్ ఐ కాల్వ 50 మీటర్లు తీస్తే నాగిళ్ల వరకు సాగునీరు అందేవని 50 మీటర్ల కాలువ తీయడానికి నీవు నిధులు మంజూరు చేయించలేకపోయావని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం బ్లాక్మెయిల్ చేయడం తప్ప నువ్వు కల్వకుర్తికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తిని మోడల్ నియోజకవర్గంగా రూపు దిద్దుతారని చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వంలో కసిరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు. హనుమాన్ నగర్ 16వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో చేపట్టిన సిసి రోడ్డు మురుగు కాలువ నిర్మాణం పనులను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెల రామకృష్ణ, నరసింహ, బాల గౌడ్, రేష్మ, సాలం, అబ్బు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

